పత్రికాప్రకటన కాకినాడ, 10.7.2018

పోలవరం ప్రోజెక్ట్ నిర్వాసితుల పునరావాస కాలనీల నిర్మాణాలను ఫాస్ట్ ట్రాక్ విధానంలో వచ్చే అక్టోబరు మాసాంతానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు.

మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా పోలవరం ప్రోజెక్ట్ భూసేకరణ, సహాయ పునరావాస అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పునరావాస కాలనీల నిర్మాణ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోజెక్ట్ నిర్వాసిత కుటుంబాల కొరకు జిల్లాలో చేపట్టిన 17 కాలనీలకు, ఇప్పటి వరకూ టెండర్లు పూర్తయి 15 కాలనీల పనులు ప్రారంభ మైయ్యాయని, వీటి నిర్మాణాలను పర్యవేక్షిస్తున్న ఇంజనీరింగ్ శాఖలు ఫాస్ట్ ట్రాక్ మోడ్‌లో పనులు జరిపించాలని ఆదేశించారు. ఆక్టోబరులో దశరా పండుగ నాటికి లబ్దిదార కుటుంబాలు గృహప్రవేశం చేసేలా కాలనీల నిర్మాణలను వేగవంతం చేయాలన్నారు. గృహాలతో పాటు కాలనీలలో అంతర్గత రోడ్లు, డ్రెయిన్లు, ఓహెచ్ఆర్ ట్యాంకులు, విద్యుదీకరణ పనులు కూడా సమాంతరంగా నిరహించాలని రోడ్ల వెంబడి ఉపాధి హామీ పథకం ద్వారా ఎవెన్యూ ప్లాంటేషన్ క్రింద మొక్కలు నాటించాలని ఆదేశించారు. అలాగే ఈ నెలలో లబ్దిదారులందరి ప్లాట్‌లలో వనం-మనం కార్యక్రమం క్రింద ఒక పండ్ల మొక్కను నాటించాలని సూచించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున, రాజమండ్రి మున్సిపల్ కమీషనర్ సుమీత్‌కుమార్ గాంధీ, అసిస్టెంట్ కలెక్టర్ ధ్యాన చంద్ర, రంపచోడవరం సబ్ కలెక్టర్ డా.వి.వినోద్‌కుమర్, చింతూరు ఐటిడిఏ పిఓ అభిషిక్త కిషోర్, భూసేకరణ స్పెషల్ కలెక్టర్ భాను ప్రసాద్, ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్, హౌసింగ్, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)